
సాక్షి
పల్నాడు

శనివారం | 29 | జూలై | 2023

I



సాగర్ నీటిమట్టం
విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటి మట్టం శుక్రవారం 515.40 అడుగుల వద్ద ఉంది. కుడి కాలువకు 4,940, ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.



28 టీఎంసీలకు చేరిన పులిచింతల
అచ్చంపేట: ఎగువ ప్రాంతాల నుంచి వరద వచ్చి చేరుతుండటంతో పులిచింతల నీటి నిల్వ శుక్రవారం సాయంత్రానికి 28.43 43 టీఎంసీలకు చేరింది.



శివసేవలో కశ్మీర్ న్యాయమూర్తి
అమరావతి: బాలచాముండికా సమేత అమరేశ్వర స్వామిని శుక్రవారం జమ్ము కశ్మీర్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తషిరబ్‌స్తాన్ దంపతులు దర్శించుకున్నారు.

దుష్టజీవి దౌర్జన్యకాండ

- నిత్యం అసత్య ఆరోపణలే
- రాజకీయ కుట్రలే
- ఇదీ టీడీపీ వినుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి జీవీ ఆంజనేయులు తీరు
- సొంత డెయిరీ ఫాంలో గుంతలు తవ్వితే ప్రభుత్వ భూమిలో ఎమ్మెల్యే అక్రమ మైనింగ్ అంటూ వింత ఆరోపణలు
- బొల్లా వ్యక్తిగత ఎస్టేట్‌లోకి దౌర్జన్యంగా వెళ్లి వీరంగం
- టీడీపీ చొరబాటుపై డెయిరీ సిబ్బంది ఫిర్యాదు చేస్తే అక్రమ కేసులంటూ గగ్గోలు
- నేరుగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడిపైనే దాడులు
- గత ప్రభుత్వ హయాంలో రూ.వందల కోట్ల దోపిడీ !
- నకిలీ బయో వ్యాపారంలో రైతులను నిండా ముంచిన వైనం

సాక్షి, నరసరావుపేట: జర్మనీ నియంత హిట్లర్ వద్ద ప్రసార శాఖ మంత్రిగా పనిచేసిన గోబెల్స్ అబద్ధాలను విపరీతంగా ప్రచారం చేయించి ప్రజలను నిజమని నమ్మించేవారట. అదే గోబెల్స్ సిద్ధాంతాన్ని తొలి నుంచి చంద్రబాబు, ఆయన వెంట నడిచే నాయకులు పాటిస్తుంటారు. తమ అనుకూల మీడియాలో అబద్ధాలను ప్రచారంలోకి తెచ్చి నిజమని ముద్రవేసే యత్నం చేస్తుంటారు. వినుకొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి జీవీ ఆంజనేయులు ఈ గోబెల్స్ సిద్ధాంతంలో దిట్ట. నిత్యం అధికారపార్టీ, స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడిపై అసత్య ఆరోపణలు చేసి, తన అనుకూల మీడియాలో ప్రచారం చేసి రాజకీయాలు చేస్తుంటారు. అది కాస్త అడ్డం తిరిగితే తప్పించుకునేందుకు భౌతిక దాడులూ చేయించడం ఆయనకు పరిపాటిగా మారింది.

సొంత డెయిరీ ఫాంలో గుంత తవ్వితే..
వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నాలుగేళ్లుగా ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందుతున్నారు. వెనకబడిన వినుకొండ నియోజకవర్గంలో రూ.కోట్లు ఖర్చు చేసి ఓ పెద్ద డెయిరీ ఫాంను ఏర్పాటు చేసి ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు రెండు వేల మందికి ఉపాధి కల్పించేందుకు పనులు ప్రారంభించారు. అందులో భాగంగా ఆవుల నుంచి పాలు పిండేందుకు సుమారు రూ.2 కోట్ల విలువ చేసే ఆటోమేటిక్ మిల్క్ మిషన్ ఏర్పాటుకు తన సొంత పొలంలో 20 అడుగుల గుంతను తీసి మట్టిని సమీపంలో కుప్పలుగా పోశారు. దీన్ని ఎలాగైనా రాజకీయంగా వాడుకునేందుకు జీవీ ఆంజనేయులు ఆ డెయిరీ ఫాంకు సమీపంలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 1 నుంచి మట్టిని వందల ట్రిప్పులు తన పొలానికి అక్రమంగా ఎమ్మెల్యే తోలుకున్నారంటూ జీవీ ఆంజనేయులు ప్రచారం చేశారు. వందలాది మంది కార్యకర్తలతో ఎమ్మెల్యే డెయిరీ ఫాంలోకి ప్రవేశించి తమ అనుకూల మీడియాలో ప్రసంగాలు చేశారు. కొంత ఆస్తిని నష్టపరిచారు. దీనిపై డెయిరీ మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.



తన సొంత స్థలంలో డెయిరీ ఫాం కోసం తవ్విన గుంతను రెవెన్యూ అధికారులకు చూపుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



ప్రభుత్వ భూమిలో అక్రమ మైనింగ్ అంటూ జీవీ నిరసన (ఫైల్)

ఎమ్మెల్యేపై దాడికి కుట్ర
ఎమ్మెల్యే సొంత పొలంలో జరుగుతున్న నిర్మాణాలను పక్కదారి పట్టించి మట్టి అక్రమ రవాణా అంటూ ప్రచారం చేయడంతో వినుకొండ ప్రజలు జీవీ ఆంజనేయులు చేస్తున్న రాద్ధాంతంలోని అసలు నిజాన్ని అర్థం చేసుకొని అసహ్యించుకున్నారు. దీనిని పక్కదారి పట్టించేందుకు ఎమ్మెల్యే బొల్లాపై తన అనుచరులతో దాడికి దిగారు. తన ఫేస్‌బుక్ ఖాతాలో 'ఎమ్మెల్యే బొల్లాను పరిగెత్తించిన టీడీపీ' అని పోస్టులు పెట్టి ఉదయానికి బొల్లా కవ్వించారంటూ మాటమార్చారు. టీడీపీ ధర్నాకు పోలీసుల నుంచి అనుమతి తీసుకోలేదు.

మరుగుదొడ్లనూ వదలలేదు
మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మరుగుదొడ్లనూ వదలకుండా అవినీతి చేశారు. ఈపూరు మండలంలోని ఊడిజర్లలోనే లబ్ధిదారులకు తెలియకుండా టీడీపీ నేతలు రూ.35 లక్షల మేర దోచుకున్నారు. ఒకే ఇంటి కుటుంబ సభ్యుల పేర్లతో మరుగుదొడ్లు నిర్మించకుండానే నిర్మించినట్లు సృష్టించి పాత దొడ్లకు బిల్లులు చేసుకుని ప్రభుత్వ సొమ్ము కాజేశారంటూ అప్పట్లో విమర్శలు వెల్లువెత్తాయి.

జీవీ బయో వ్యాపారంతోనూ రైతులకు నష్టాలు
వివిధ రకాల కంపెనీల పేరుతో రాష్ట్రంలోని ఇతర జిల్లాలు, పక్క రాష్ట్రాల్లోనూ భారీ ఎత్తున జీవీ చేసిన నకిలీ బయో వ్యాపారంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ వ్యవహారంలో నెల్లూరు జిల్లా వెంకటగిరి, సూళ్లూరుపేట, నాయుడుపేట, చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి, తిరుపతి, ప్రకాశం, కర్నూల్ సహా పక్క రాష్ట్రాల్లోనూ కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో జీవీ కంపెనీల్లో చిరుద్యోగులు ఇరుక్కున్నారు. జైలు శిక్షలూ అనుభవించారట. ఇలా వందల కోట్ల అక్రమార్జన వెనకేసుకున్న జీవీ నేడు నీతి సూక్తులు చెప్పడంతో వినుకొండ ప్రజలు నవ్వుకుంటున్నారు.

'జీవి'తమంతా అవినీతి
ప్రతిపక్షంలో ఉండి ఇన్ని నీతి కథలు చెబుతున్న జీవీ ఆంజనేయులు గతమెంతో అవినీతిమయమని వినుకొండ ప్రజలు కథలుకథలుగా చెబుతున్నారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక నీరు–చెట్టు, ఇసుక, మట్టి, ఇలా దేన్నీ వదలకుండా దొరికినంత అడ్డంగా దోచేశారట. బంధువులు, బినామీల ద్వారా పోరంబోకు, అగ్రహారం భూములను అడ్డంగా ఆక్రమించారని విమర్శలు ఉన్నాయి. నిరుపేదలకు ప్రభుత్వాలిచ్చిన భూముల్లో అక్రమంగా చేపల చెరువులు తవ్వేశారట. బొల్లాపల్లి మండలం అయ్యన్నపాలెం అగ్రహారంలో 450 ఎకరాల కొత్తచెరువు భూమిలోని సర్వే నంబర్–439లో సుమారు 180 ఎకరాలు జీవీ ఆంజనేయులు, ఆయన బావమరిది కె.నరసింహారావు, బినామీల ద్వారా ఆక్రమించుకున్నారని విమర్శలు ఉన్నాయి. గుమ్మనంపాడులోనూ ఇనాం భూములను జీవీ బినామీలతో ఆక్రమించారని ఆ గ్రామస్తుల ఆవేదన. వినుకొండ రూరల్ మండలం నడిగడ్డ పంచాయతీ కొప్పుకొండలో వాగు, పోరంబోకు భూములను జీవీ తన బంధువుల పేరు మీదకు మార్చుకొని చేపల చెరువులను నిర్వహించారు. జీవీ ఆంజనేయులు కనుసన్నల్లో రేషన్ బియ్యం మాఫియా 2014 నుంచి 2019 మధ్య పెద్ద ఎత్తున సాగిందని సమాచారం. నీరు–చెట్టు పథకంలో అవినీతికి పాల్పడ్డారని విమర్శలు ఉన్నాయి.



బొల్లాపల్లి మండలం అయ్యన్నపాలెంలో జీవీ ఆక్రమించారని చెబుతున్న భూములు

• గుండ్లకమ్మకు గుండెకోత



గత ప్రభుత్వ హయాంలో గుండ్లకమ్మ వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా (ఫైల్)

నూజెండ్ల మండలంలోని ములకలూరు, ఐనవోలు, పువ్వాడ, జంగాలపల్లి ఉప్పలపాడు, తదితర గ్రామాల్లో గుండ్లకమ్మ నదిలో ఇసుక అక్రమ రవాణా చేసి రూ.కోట్లు దండుకున్నారనే విమర్శలూ టీడీపీ నేతలపై ఉన్నాయి. నియోజకవర్గంలోని చెరువుల్లో మట్టిని అక్రమంగా తవ్వి మట్టిని అమ్మి రూ.కోట్లు గడించారని సమాచారం. బొల్లాపల్లి మండలం పేరూరుపాడు గ్రామంలో ఉన్న 1,065 ఎకరాల చెరువులో ఇటుకల తయారీకి ఉపయోగించే మట్టిని తవ్వి 30 వేలకు పైగా ట్రక్కులను ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో ట్రక్కు రూ.3 వేల నుంచి 5 వేలకు అమ్ముకున్నారని ప్రచారం నడిచింది.

న్యూస్‌రీల్

ఓటరు జాబితా తయారీలో ఫిర్యాదులపై స్పందించాలి



నరసరావుపేట: ఓటర్ల జాబితాకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించి నిష్పక్షపాత విచారణ నిర్వహించి నివేదిక ఆధారంగా తుది జాబితా సిద్ధం చేయాలని కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుంచి చీఫ్ ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి కలెక్టర్‌తోపాటు జేసీ ఎ.శ్యామ్‌ప్రసాద్, డీఆర్వో కె.వినాయకం హాజరయ్యారు. జిల్లాలో జరుగుతున్న ఓటర్ల సర్వే గురించి కలెక్టర్ వివరించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారీపై సూచనలు, సలహాలు ఇచ్చారు. సమావేశంలో జిల్లా సీపీఓ ముక్తేశ్వరరావు, పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ వసంత బాబు, సత్తెనపల్లి, నరసరావుపేట ఆర్డీఓలు రాజకుమారి, శేషిరెడ్డి, కలెక్టరేట్ ఏఓ అనీల్ కుమార్, తహసీల్దార్ రమణా నాయక్ పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలపై కేసు
వినుకొండ(నూజెండ్ల) : వినుకొండ పట్టణంలో గురువారం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడిపై టీడీపీ అల్లరి మూకలు, మాజీ ఎమ్మెల్యే జీవీ అనుచరులు దాడి చేసిన నేపథ్యంలో పోలీసులు దాడికి బాధ్యులైన వారిపై కేసు నమోదు చేశారు. దాడిలో ఎమ్మెల్యే గన్‌మెన్ షేక్ నబి సాహెబ్‌కు గాయాలయ్యాయి. గన్‌మెన్ ఫిర్యాదు మేరకు టీడీపీ నాయకులు జగ్గారావు, పి.వి.సురేష్, గడిపూడి విశ్వనాథం, పఠాన్ ఆయూబ్‌ఖాన్, తూమాటి కాశీ, నర్రా కిషోర్, వీరగంధం ప్రశాంత్, మీసాల మురళీ కృష్ణతోపాటు మరో 200 మంది కార్యకర్తలపై 147,148,341,353,332,324, ఆర్/డబ్ల్యూ 149 ఐపీసీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ప్రతిభా బాల పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం
నెహ్రూనగర్(గుంటూరు ఈస్ట్): ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్–2024కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారిత అధికారి బి.మనోరంజని శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. క్రీడలు, సామాజిక సేవ, సైన్స్, టెక్నాలజీ, పర్యావరణం, కళలు, కొత్త ఆవిష్కరణల రూపకల్పనలో ప్రతిభ చూపిన బాలలు (ఆగస్టు 31 నాటికి 18 సంవత్సరాలు నిండని వారు) బాల పురస్కార్ కోసం ఆన్‌లైన్‌లో హెచ్‌టీటీపీఎస్://అవార్డ్స్.జీఓవీ.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బాపట్లకు విచ్చేసిన ఇంతియాజ్



బాపట్ల : సీసీఎల్ ప్రత్యేక కార్యదర్శి, సెర్ప్ రాష్ట్ర సీఈవో ఇంతియాజ్ బాపట్ల జిల్లా కలెక్టరేట్‌ను శుక్రవారం సందర్శించారు. కలెక్టర్ పి.రంజిత్ బాషా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఆయన వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ సి.హెచ్.శ్రీధర్, డీఆర్‌ఓ కె.లక్ష్మీశివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీ ఎన్నికకు నామినేషన్లు
నెహ్రూనగర్(గుంటూరు ఈస్ట్): గుంటూరు నగర పాలక సంస్థ స్థాయి సంఘం (స్టాండింగ్ కమిటీ) ఎన్నికకు ఐదుగురు నామినేషన్లు వేశారని నగర కమిషనర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు ఈ నెల 22న నోటిఫికేషన్ ఇచ్చామని వెల్లడించారు. ఆగస్ట్ 11న ఎన్నిక జరగనుందని, ఈ నెల 27 నుంచి ఆగస్ట్ 1 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఆగస్ట్ 2న నామినేషన్ల పరిశీలన నిర్వహించి, అర్హత కలిగిన వారి లిస్టును అదేరోజు పబ్లిష్ చేస్తామని వెల్లడించారు. ఆగస్ట్ 7 వరకు నామినేషన్ల ఉపసంహరణ చేసుకోవడానికి గడువు ఉందని, అదే రోజు ఫైనల్ లిస్టు పబ్లిష్ చేస్తారని పేర్కొన్నారు. ఆగస్ట్ 11న నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, అదే రోజు 3 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తామని వివరించారు.

అర్హులకు 'పట్టా'భిషేకం



పేదలకు నివేశన స్థలాల పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

- 27 మంది పేదలకు నివేశన స్థలాల పట్టాల పంపిణీ
- 98 మంది లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేయించి, శంకుస్థాపన
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: అర్హత ఉన్న ప్రతి పేదవానికీ రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకు అతీతంగా 'పట్టా'భిషేకం చేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. సత్తెనపల్లిలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో పట్టణంలోని 19వ వార్డులో నివసిస్తున్న 27 మంది నిరుపేద లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 98 మందికి పట్టాలు ఇవ్వాల్సి ఉండగా 62 మందిని ఎంపిక చేసి 21 మందికి మాత్రమే పట్టాలు ఇచ్చారని, మిగిలిన 47 మందిలో రీవెరిఫికేషన్ చేసి అర్హులైన 27 మందికి పట్టాలు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. మిగిలిన అర్హులకూ త్వరలోనే పూర్తి స్థాయిలో పరిశీలించి తప్పకుండా ఇంటి పట్టాలు అందిస్తామన్నారు. పట్టాలు మంజూరు చేయడంతోపాటు పక్కా గృహాలు కూడా మంజూరు చేయించి శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకుడు పక్కాల సూరిబాబు, ఏఎంసీ చైర్మన్ పెండెం బాబురావు, కో–ఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి, తహసీల్దార్ సురేష్ నాయక్, వార్డు కౌన్సిలర్ అవ్వారు శ్రీనివాసరావు, నందిగామ ఆదాం, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, గొల్లపల్లి రాము, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యాసారపు బాబు, రేపూడి రవితేజ, చిలక రమణయ్య, బండి మల్లికార్జునరెడ్డి, ఆకుల హనుమంతురావు, వల్లెం నరసింహారావు, ఉల్లంగుల ప్రసాద్ బాబు, శిరిగిరి వెంకట్రావు పాల్గొన్నారు.

ఫోర్టిఫైడ్ బియ్యంతో రక్తహీనత నివారణ

- రైస్‌కార్డు లబ్ధిదారులకు ఆగస్టు ఒకటి నుంచి పంపిణీకి చర్యలు
- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి పద్మశ్రీ



నరసరావుపేట: జాతీయ ఆహార భద్రతా చట్టం ద్వారా జిల్లాలోని రైస్ కార్డు లబ్ధిదారులకు ఆగస్టు ఒకటో తేదీ నుంచి ప్రభుత్వం ఫోర్టిఫైడ్ బియ్యాన్ని సరఫరా చేస్తోందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎస్.పద్మశ్రీ శుక్రవారం చెప్పారు. జిల్లా అంతటా మధ్యస్థ సన్నరకం బియ్యాన్ని సార్టెక్స్ చేసి అత్యుత్తమ పోషక విలువలతో కూడిన ఫోర్టిఫైడ్ బియ్యంగా మార్చి పంపిణీ చేయనున్నట్టు వివరించారు. మహిళలు, పిల్లల్లో పోషకాహార లోపం అధికంగా ఉన్నందున దీనిని అధిగమించేందుకు ఈ ఫోర్టిఫైడ్ బియ్యం ఉపకరిస్తోందని, ఈ బియ్యంలో విటమిన్–బీ 12, ఫోలిక్‌యాసిడ్, ఐరన్ ఉంటాయని, దీనివల్ల రక్తహీనత తగ్గుతుందని వెల్లడించారు. అందరూ ఈ బియ్యాన్ని వాడాలని సూచించారు. ఈ బియ్యంతో నాడీ వ్యవస్థ పనితీరు కూడా మెరుగుపడుతుందని చెప్పారు. ఈ బియ్యం కడిగే సమయంలో నీటిపై తేలిన బియ్యాన్ని తొలగించకుండా కలిపి వండుకోవాలన్నారు. బియ్యాన్ని కడిగిన నీటితోనే వంట చేసుకోవాలని సూచించారు. బియ్యంపై అపోహలు వలదని, అందరూ తినొచ్చని చెప్పారు. ఇదిలా ఉంటే ఫోర్టిఫైడ్ నాణ్యమైన గోధుమపిండి కేజీ పాకెట్ రూ.16కే జూలై నుంచే పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. ఈనెలలో 58,096 మందికి గోధుమపిండి అందజేసినట్టు తెలిపారు. ఆగస్టు నెల నుంచి ఫోర్టిఫైడ్ బియ్యంతోపాటు గోధుమపిండి, చక్కెర సరఫరా చేస్తామని వెల్లడించారు. ప్రజాపంపిణీపై నిరంతర నిఘా ఏర్పాటు చేశామని, గత ఆరునెలల్లో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టి 72 కేసులు నమోదు చేస్తామని వివరించారు. రైస్ మిల్లులపై దాడులు చేసి రెండు కేసులు పెట్టి 1,302 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ కమిటీ
సాక్షి ప్రతినిధి, గుంటూరు: తాడేపల్లిలోని కేఎల్ యూనివర్సిటీలో ఇటీవల వరుసగా జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ కమిటీని నియమిస్తూ కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. బుధవారం పశ్చిమబెంగాల్‌కు చెందిన విద్యార్థి ఆత్మహత్య చేసుకోగా శుక్రవారం కర్నూలుకు చెందిన విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇద్దరూ బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీలో ఇటీవల జరిగిన అన్ని ఆత్మహత్యలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ విచారణ కమిటీలో తెనాలి సబ్ కలెక్టర్, మంగళగిరి డీఎస్పీ, కళాశాల విద్య ఆర్జేడీలను సభ్యులుగా నియమించారు.

నర్సింగ్ ట్యూటర్స్‌గా ప్రమోషన్లు
గుంటూరు మెడికల్ : గుంటూరు నర్సింగ్ కళాశాలలో ఖాళీగా ఉన్న నర్సింగ్ ట్యూటర్స్ గ్రేడ్–2 పోస్టులను శుక్రవారం ప్రమోషన్ కౌన్సెలింగ్ నిర్వహించి భర్తీ చేశారు. గుంటూరు నర్సింగ్ కళాశాలలో ఏడు పోస్టులను, ఒంగోలు నర్సింగ్ కళాశాలలో ఒక పోస్టును గుంటూరు ప్రాంతీయ వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు (ఆర్డీ) డాక్టర్ జొన్నలగడ్డ యాస్మిన్ కౌన్సెలింగ్ నిర్వహించి స్టాఫ్ నర్సులుగా పనిచేస్తూ బీఎస్సీ నర్సింగ్ అర్హత ఉన్నవారితో భర్తీ చేశారు. సకాలంలో ప్రమోషన్లు కల్పించినందుకు ఆర్డీకి నర్సింగ్ యూనియన్ నేతలు బెల్లంకొండ శైలజ, వెల్లంపల్లి పద్మజ కృతజ్ఞతలు తెలిపారు.

యార్డులో 24,489 బస్తాల మిర్చి విక్రయం
కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు శుక్రవారం 23,649 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 24,489 బస్తాల అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.9,500 నుంచి రూ.23,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.11 వేల నుంచి 26 వేల వరకు లభించింది. ఏసీ కామన్ రకం క్వింటాలుకు రూ.10 వేల నుంచి రూ.22 వేల వరకు పలికింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ.11 వేల నుంచి 25 వేల వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5 వేల నుంచి రూ.14,500 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 8,292 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

నకిలీ నోట్లతో బంగారు వ్యాపారికి టోకరా

తాడేపల్లి ముఠా దందా
- పోలీసులను ఆశ్రయించిన బాధితుడు
- 20 రోజులు గడుస్తున్నా కనిపించని పురోగతి



నిందితుడు రంగస్వామి (ఫైల్)

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో జరిగిన ఓ ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. డబ్బుల మార్పిడి పేరుతో నకిలీ నోట్లు ఇచ్చి ఓ బంగారు వ్యాపారికి టోకరా వేసిన ఘటన జరిగి 20 రోజులు అవుతున్నా ఆ కేసులో పోలీసులు ఎటువంటి పురోగతీ సాధించలేదు. చేతికి దొరికిన దొంగలను వదిలేసి ఏమీ తెలియనట్లు పోలీసులు నటిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు కర్నూలు జిల్లా ఆత్మకూరు నుంచి వలస వచ్చి తాడేపల్లి సీతానగరంలో నివాసముంటూ పలు నేరాల్లో నిందితుడిగా ఉన్న రంగస్వామి కొంతమంది యువకులతో కలిసి రూ.2 వేల నోట్లు కోటి రూపాయలు ఇస్తే, రూ.80 లక్షలు రూ.500 నోట్లు ఇస్తానంటూ తెనాలిలో బంగారు వ్యాపారం చేసుకునే శివను నమ్మించారు. జూలై 9న తాడేపల్లి మంగళగిరి మధ్యలో ఉన్న డిలైట్ దాబా వెనుక తమ నివాసంలో డబ్బులు ఇస్తామని చెప్పి పిలిపించారు. దీనికోసం అప్పటికప్పుడు ఒక ఇల్లు అద్దెకు తీసుకున్నారు. అట్టపెట్టెల్లో పైన, కింద అసలు రూ.500 నోట్లు పెట్టి, మిగిలినవి నకిలీ నోట్లు పెట్టారు. తెనాలి నుంచి వచ్చిన బంగారు వ్యాపారి శివ రూ.500 నోట్ల అట్టపెట్టెలను చూశారు. అనంతరం రూ.2 వేల నోట్లు రంగస్వామికి ఇచ్చారు. ఈ సందర్భంగా శివను కొంచెం సేపు మాటల్లో పెట్టిన రంగస్వామి ముఠా చివరకు పోలీసులు వస్తున్నారంటూ కోటి రూపాయలు విలువైన రూ.2 వేల నోట్లను తీసుకుని పరారయ్యారు. అనంతరం శివ అట్టపెట్టెల్లో ఉన్న నోట్లను పరిశీలించగా అన్నీ నకిలీ నోట్లు కావడంతో లబోదిబోమంటూ తాడేపల్లి పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు జూలై 9న కేసు నమోదు చేశారు. సొమ్ముతో పరారైన రంగస్వామి, అతని భార్య భార్గవి, అత్త రూతు కోసం పోలీసులు వెతుకులాట ప్రారంభించారు. వీరితోపాటు తాడేపల్లికి చెందిన పాత నేరస్తులు భరత్, మనోజ్, శ్రీను ఉన్నట్లు గుర్తించారు. భరత్, మనోజ్, శ్రీనుతోపాటు కారు డ్రైవర్, మరో వ్యక్తిని ఈ మధ్యకాలంలో చెన్నైలో అదుపులోకి తీసుకున్నారని సమాచారం. తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో విచారించకుండా గుంటూరు సీసీఎస్ పోలీస్‌స్టేషన్‌లో వారిని నాలుగు రోజులపాటు విచారణ చేసినట్టు తెలిసింది. చివరకు ఏమి జరిగిందో ఏమో కానీ పోలీసుల అదుపులో ఉన్న వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపేసినట్టు సమాచారం. వారి వద్ద నుంచి ఒక్క రూపాయి కూడా రికవరీ చేయలేదు. శివను మోసం చేసి తీసుకున్న రూ.కోటిలో రూ.25 లక్షలు భరత్‌కు, మనోజ్‌కు, శ్రీనుకు ఇవ్వగా మరో రూ.3 లక్షలు స్థానికంగా ఉన్న ఓ నాయకుడికి ఇచ్చి ఎటువంటి ఇబ్బంది ఏర్పడినా సెటిల్ చేయాలని చెప్పి రంగస్వామి కోరినట్టు తెలుస్తోంది. అనంతరం అతను భార్య భార్గవి, అత్త రూతుతో కలిసి హైదరాబాద్ పరారైనట్లు సమాచారం.

నోట్ల మార్పిడి ఘటన వాస్తవమే
నోట్ల మార్పిడి ఘటన వాస్తవమే. దీనిపై కేసు నమోదు చేశాం. ప్రధాన నిందితుడు రంగస్వామి కోసం గాలింపు చేపట్టాం. అతడితోపాటు అతని అనుచరులూ పరారీలో ఉన్నారు. వారు ఉపయోగించిన కారు డ్రైవర్‌ను, మరో వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించాం. వారి వద్ద ఎటువంటి సమాచారం లభ్యం కాలేదు. త్వరలోనే నిందితుడు రంగస్వామిని, అందులో పాలుపంచుకున్న వారిని అరెస్ట్ చేస్తాం.

– శేషగిరి, సీఐ, తాడేపల్లి

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఏపీసీపీడీసీఎల్ సీఆర్డీఏ సర్కిల్ ఎస్ఈ విజయ్‌కుమార్

తాడికొండ: ఏపీలో కురుస్తున్న కుండపోత వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీసీపీడీసీఎల్ సీఆర్డీఏ సర్కిల్ ఎస్ఈ పి.విజయ్‌కుమార్ సూచించారు. వర్షాల వల్ల విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయాల పర్యవేక్షణకు జిల్లా కేంద్రాల్లోని సూపరింటెండింగ్ ఇంజినీర్ల కార్యాలయాల్లో ఈఈ/టెక్నికల్ నియంత్రణలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఇప్పటికే ఉన్న టోల్ ఫ్రీ నంబరు 1912కు అదనంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేశామని, తుఫాను లేదా అధిక వర్షాల వల్ల విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయాలకు సంబంధించి అన్ని పనులు పూర్తయ్యే వరకు 24/7 ఈ కేంద్రాలు పనిచేస్తాయని పేర్కొన్నారు. ప్రజలు తమ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, స్తంభాలు/ ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడం, ఇతర సరఫరా సంబంధిత సమస్యల పరిష్కారానికి ఆయా సర్కిల్ పరిధిలోని నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

విద్యుత్ సమస్యలపై సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు ఇలా..

ప్రాంతం	ఫోన్ నంబర్
సీఆర్‌డీఏ	83310 92947
గుంటూరు	94408 17526/08632 237755
విజయవాడ	9440817561
ఒంగోలు	94408 17491/0859 223248

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ నోబుల్ ఓపెన్ కాలేజీ 10th క్లాసు మరియు ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు గొప్ప సదవకాశం.M.L.T, M.P.H.W. ఫిజియోథెరపీ, డైరీ టెక్నాలజీ అడ్మిషన్స్ కొరకు సంప్రదించండి: 9542673473, 9000667762

DISTANCE EDUCATION

■ ఇంటర్ ఫెయిలయ్యారా ! చింతించవద్దు - Join Inter One Sitting. Govt. Recognised Board. Exams : October - 2023. (C) Vijayawada : 89774 25849, 91333 40140

REAL ESTATE

■ సత్తెనపల్లి పరిసర ప్రాంతాలలో స్థలాలు, పొలాలు అమ్మదలచిన, కొనదలచిన వారు మరియు డెవలప్‌మెంట్‌కి స్థలాలు పొలాలు ఇవ్వదలచినవారు సంప్రదించండి: 9392132122, 8184955577

FLAT FOR SALE

■ పద్మినివాస్ : ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వే గేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 38.50 లక్షలకే అమ్మబడును. ఫోన్ : 98481 10543, 70936 09070

HOUSE FOR SALE

■ 1800 చ॥గ॥లు చుట్టూ కాంపౌండ్ వాల్, తోట మరియు ఇల్లుతో వారధి వద్ద విజయవాడ క్లబ్ దగ్గరలో అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 8309738099, 9899445678

PLOT FOR SALE

■ గుంటూరు రింగ్‌రోడ్డు సెకండ్ ఫేస్‌లో పడమర ఫేసింగ్ కలిగిన 146 గజాల (23.5X56 = 146) స్థలం అమ్మకమునకు కలదు: 6305874799

■ ఉడా అప్రూవల్ ప్లాట్, రాజీవ్ టౌన్‌షిప్‌లో ప్లాట్ నెం-452. పడమర ఫేసింగ్. 250 చదరపు గజాలు 40 అడుగుల రోడ్డు. గేటెడ్ కమ్యూనిటీకి దగ్గరలో చ.గ. రేటు రూ. 19000/- 9849719999

■ అమీనాబాద్‌లో కళ్ళంవారి గ్రీన్ సిటీ నందు సిఆర్‌డిఏ అప్రూవ్డ్ లే అవుట్ నందు ఇండిపెండెంట్ గృహాలు మరియు ప్లాట్లు అమ్మకమునకు కలవు: 9949827656, 9177959529

■ అమీనాబాద్‌లో కళ్ళంవారి గ్రీన్ సిటీకి ఆను కొని వున్న 9 ఎకరముల లేఅవుట్‌నకు ఉపయోగపడు భూమి అమ్మకమునకు కలదు. 9949827656, 9177959529

■ ఓబులనాయుడు పాలెంలో కళ్ళంవారి భాగ్యనగర్ సిఆర్‌డిఏ అప్రూవ్డ్ లేఅవుట్ నందు గృహాలకు మధ్యగల ప్లాట్లు అమ్మకమునకు కలవు. 9949827656, 9177959529

LEASE / SALE

■ తెనాలి బుర్రిపాలెం రోడ్‌లో గుప్తా కాలేజ్ వద్ద 1 ఎకరం విస్తీర్ణంలో నెలకొల్పబడిన మనోప్రకాష్ మానసిక చికిత్సాలయం మొత్తంగా విడివిడిగా అమ్మకం/అద్దెకు. 9440220551, 8500514024

TOLET COMMERCIAL

■ గుంటూరు అరండల్‌పేట 9వలైను 2వ అడ్డ రోడ్డు D.No:6-9-28, గ్రౌండ్‌ఫ్లోర్, 2వఫ్లోర్, 3వఫ్లోర్ 1200 Sft సౌత్ ఫేసింగ్ కమర్షియల్‌కు అద్దెకు ఇవ్వబడును: 9700118383

SERVICES

■ కపిల ఆవు అమ్మబడును. పూర్తి నల్ల రంగు (8నెలల చూడి) మరియు తెల్ల ఆవు అమ్మకమునకు కలదు. పూర్తి వివరాలకు సంప్రదించండి: 9985091890

ASTROLOGY

■ విద్య, ఇంటి, వ్యాపార, ప్రేమ వివాహం, ఆరోగ్య సమస్య ఒక్క కాల్‌తో అన్ని సమస్యలకు పరిష్కారము బాబా MS ఖాన్. Hyd. Ph: 9652149253

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 9912105656

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈరోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ (100% జెన్యూన్) సంప్రదించండి : ✆ 945 945 3338

PASSPORT MISSING

■ దుంపా దశరథరామిరెడ్డి S/o దుంపా పేరారెడ్డి R/o డోర్ నెం.4-6-38/1, రెడ్లబజారు, కొరిటిపాడు, గుంటూరు సిటీ అను పేరిట గల పాస్‌పోర్ట్ నెం. A5388316 ది. 21-07-2023న నా ఇంటి వద్ద నుండి లాడ్జి సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా మార్గమధ్యలో పోయినది. దొరికిన వారు అందజేయగలరు. సెల్:9642711713

■ గంపల సాయి సిద్ధార్థరెడ్డి S/o రమేష్‌రెడ్డి Door No7-1-111B వెంకటప్రసాద్‌నగర్, నరసరావుపేట, పల్నాడుజిల్లా. అను నేను నరసరావుపేట బస్టాండ్ నుండి ఆటోలో ఇంటికి వెళ్తుండగా బ్యాగ్‌పోయినది. Passport No: T2509290 మరియు సర్టిఫికెట్స్ పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెం. 8019863963

TOURS & TRAVELS

■ కార్తీకపౌర్ణమి సందర్భంగా కాశీయాత్ర 22-11-2023, ద॥పూరి, కోణార్క్, భువనేశ్వర్, సాక్షి గోపాల్,అలహాబాద్,సీతాముడి, 9రోజులు టి॥ ఒక్కింటికి 10500. ST ట్రావెల్స్, 9885853240

WANTED

■ ప్రముఖ బ్యాంకులలో కం॥ ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, అకౌంటెంట్స్, క్యాషియర్లు: 10th-డిగ్రీ, జీ: 25,000/- 9642252949

■ Wanted to work in a leading Spinning Industy, near Guntur. 1.Sr.HR Executive: 5-10y Exp. in Pay roll preparation, PF & ESI. 2. Sr.Accountant : 5-10y Exp. in accounts, should know Tally ERP, TDS, GST. 3.Dispatch Assistant: 5-10y Exp. in invoice & other sale documents preparation and should know Tally ERP, GST. 4. Sr.Fitters: LR 6/S & LR9AXL 5-10y Exp. 5.Idle Fitters & Trainee Fitters: 0-4 y Exp. Contact No. 8885018107, spinningindus@gmail.com

■ గాయత్రి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు MLT ల్యాబ్ టెక్నీషియన్స్, ANM GNM నర్సులు, రిసెప్షనిస్టులు, PROలు కావలెను. సంప్రదించండి: ఓల్డ్‌క్లబ్‌రోడ్,గుంటూరు: 8008889100

■ B.C's Only: (Non - Minorities) Raghavas B.C Foundation an NGO Requires Young & Energetic Excutive Manager Q: B.Tech, MBA (Degirable) with Command Over Computer Applications Making and Uploading Videos on Social Flatforms, Sal: 20,000 send Resume to raghavasbcs@gmail.com

■ Vacancies in a Manufacturing Company at Autonagar, Guntur. Prority for married women candidates. Qual: B.Tech (Electrical & Electronics). Send Resume to rao@vasthi.com Cont: 7396994384

■ తెనాలి మా ఆఫీస్ (Mee Show లాజిస్టిక్స్)లో పనిచేయుటకు టూ వీలర్ కలిగిన డెలివరీబాయ్స్ కావలెను. జీ:20000-25000: 8978022224, 7386214432

■ గుంటూరుసిటీలోని ప్రముఖ Blue Dart కొరియర్‌లో డెలివరీ చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Contractor-K.శ్రీనివాస్: 8919667082

■ మీకు వీడియో ఎడిటింగ్ మీద ఆసక్తి ఉందా! శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించబడును. అనుభవం గల వారికి ఉద్యోగం కలదు. స్త్రీలకు ప్రాధాన్యత: 9912325693, 8465079567

■ తెనాలి ఆటోనగర్ పోనాలిక ట్రాక్టర్స్ నందు పొన్నూరు, P.V.పాలెం, బాపట్ల, కర్లపాలెం, చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం, రేపల్లె, భట్టిప్రోలు ఏరియాలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (లోకల్ వారికి) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. 7729991100, 7729991108

■ జీతం నెలకు 12,000-15,000 రెడీమేడ్‌లో సేల్స్ అనుభవం గల స్టాఫ్ కావలెను. చిన్నారిలోకం షోరూమ్, లక్ష్మీపురం, గుంటూరు. 6300435839

■ S.M.R మార్కెటింగ్ నందు మార్కెటింగ్ చేయుటకు యువతి/యువకులు వెంటనే కావలెను. సంప్రదించు ఫోన్: 9440271577

■ తెనాలిలోని వైష్ణవి కాలేజీ హాస్టల్‌లో పని చేయుటకు మగ హాస్టల్ ఇంచార్జ్ కావలెను. హాస్టల్‌లో ఉండవలెను. ఆసక్తిగల వారు సంప్రదించండి. వైష్ణవి కాలేజి, స్టేషన్ రోడ్. 8290769284

■ తెనాలిలో ఉన్న ఐ.టి.సి. డిపోలో పనిచేయుటకు సూపర్వైజర్లు, సేల్స్‌మెన్లు, డెలివరి హెల్పర్లు కావలెను. తెనాలి పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. 9246459299 / 7013041212

■ Wanted Female English and Hindi Literature Teachers to Teach in a Reputated School. Contact: 9948446523

■ డ్రైవర్లు కావలెను: హెవీ లైసెన్స్ కలిగి ఉండవలెను. జీతం: 16,000/- నెలకు, పని చేయు ప్రదేశం: మాస్టర్‌మైండ్స్, గుంటూరు. ఫోన్ 92487 22282

■ Wanted Field Collection Executives in Narasaraopet, Sattenapalli & Perecharla. Experience Preferred. Salary + Incentives. Contact : 88856 81417, 99499 72701.

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 88854 86421.

■ విజయవాడ గురునానక్‌కాలనీలో ప్రారంభమయ్యే Amyra Silver Store నందు పనిచేయుటకు సీనియర్ సేల్స్‌మెన్ / ఉమెన్ కావలెను. Qly : ఇంటర్ / డిగ్రీ అర్హత 21 to 30 Y. జీతం 15 to 20 వేలు ESI & PF కలదు. సంప్రదించండి: ✆ 99855 55073

■ జీతం-20 వేలు, 8 గం॥ డ్యూటీ సెక్యూరిటీ ఇన్‌ఛార్జిగా మట్టపల్లిలో Ex-ఆర్మీవారు 13,500+OT సెక్యూరిటీ గార్డ్స్ మేళ్ళచెరువులో ఫ్రీ రూం, తక్కువ రేటుకు మీల్స్. ✆ 93469 73791, 86884 17132

■ ఫైనాన్స్ కంపెనీ నందు గుంటూరు, వినుకొండ, నర్సరావుపేట, తెనాలి, చిలకలూరిపేట నందు పని చేయుటకు "కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ మరియు టీమ్ లీడర్స్" కావలెను. ఫోన్ : 9399001786, 9392815938

ఈ పత్రికలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చూసి, వాటిని కచ్చితంగా పరిశీలించుకుని తదుపరి ప్రకటనదారులతో సంప్రదింపులు జరపాలని మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గుర్తించగలరు.

ఆటోనగర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

- కేసానుపల్లి వద్ద స్థలం పరిశీలన
- మైనార్టీ, గిరిజన వసతి గృహాల నిర్మాణాల పూర్తికి చర్యలు
- జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి


కేసానుపల్లి వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేటరూరల్: కేసానుపల్లి సమీపంలోని ప్రభుత్వ స్థలంలో ఆటోనగర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నరసరావుపేటలో ఆటోనగర్ ఏర్పాటుకు మండలంలోని కేసానుపల్లి సమీపంలోని 19.8 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వ భూముల నుంచి మైనర్ ఇరిగేషన్ కాలువ, హైటెన్షన్ విద్యుత్ వైర్లు ఉండటంతో సంబంధిత అధికారులతో చర్చించాలని తహసీల్దార్ రమణానాయక్‌ను ఆదేశించారు. ఆయా శాఖలకు అభ్యంతరం లేని పక్షంలో ఆటోనగర్‌కు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. అనంతరం పెద తురకపాలెం గ్రామంలోని మైనార్టీ, గిరిజన పాఠశాల, వసతిగృహాల భవనాలను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి విద్యార్థులకు వసతి గృహాలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ అసంపూర్తిగా నిలిచిపోయిన మైనార్టీ, గిరిజన పాఠశాల, వసతిగృహాల నిర్మాణాలను పూర్తిచేసేందుకు అంచనాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. దీనిని మైనార్టీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇంతియాజ్ దృష్టికి తీసుకెళ్లి భవనాల నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గిరిజన బాలికల రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాలు 80శాతం పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన నిర్మాణాలను రెండు నెలల్లో పూర్తిచేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. గ్రామస్తులకు, పాఠశాలలకు రాకపోకలు సాగించేందుకు అవసరమైన అప్రోచ్ రోడ్డును నిర్మిస్తామని తెలిపారు. గ్రామంలో ఇళ్ల స్థలాల కోసం ఐదు ఎకరాలను సిద్ధం చేశామన్నారు. ఆటోనగర్ స్థలాన్ని కేసానుపల్లి వద్ద పరిశీలించామని, త్వరలోనే తహసీల్దార్ ఇతర శాఖల అధికారులతో సమావేశమై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఆ స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు పరిశ్రమల శాఖ అధికారులతో చర్చిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ శేషిరెడ్డి, తహసీల్దార్ రమణానాయక్, జెడ్పీటీసీ సభ్యుడు పదముత్తం చిట్టిబాబు, సర్పంచ్ షేక్ ఆరీఫ్‌బాషా, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు షేక్ నూరల్ అక్తాబ్, వైఎస్సార్ సీపీ నాయకులు మారూరీ శివారెడ్డి పాల్గొన్నారు.

హెపటైటిస్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

డీఎండీహెచ్‌వో డాక్టర్ శోభారాణి



నరసరావుపేట: హెపటైటిస్–బీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జి.శోభారాణి కోరారు. శుక్రవారం ప్రపంచ హెపటైటిస్–డే పురస్కరించుకొని పల్నాడు రోడ్డులోని డీఎండీహెచ్‌వో సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ ఏడాది వన్ లైఫ్ వన్ లివర్ అనే నినాదాన్ని విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ వ్యాధికి కారణాలను, వ్యాధిని కలిగించే వైరస్ రకాలు, టాక్సిన్స్ వివరించారు. ఈ వ్యాధి ఐదు రకాల వైరస్ అ, ఆ, ఇ, ఈ–ఉ వలన కలుగుతుందన్నారు. వ్యాధి సోకిన వారి చర్మం పసుపు రంగులో మారుతుందన్నారు. లివర్‌పై ప్రభావం చూపుతుందని అన్నారు. వ్యాధి సోకిన వ్యక్తి మలం ద్వారా ఇతరులకు వ్యాపిస్తుందన్నారు. దీని నివారణకు బయట ఆహారాన్ని నివారించటం, ఫిల్టర్ చేసిన నీటిని తాగాలన్నారు. ఇది సాధారణంగా దానంతట అదే తగ్గిపోతుందన్నారు. రోగి కోలుకునే సమయంలో క్రమం తప్పకుండా కాలేయ పనితీరును పరీక్షించుకోవాలన్నారు. తగినంత విశ్రాంతి, పండ్ల రసం, ద్రవ పదార్థాలను తీసుకుంటూ ఉండాలన్నారు. హెపటైటిస్ ఆ–ఇ దీర్ఘకాలిక అంటు వ్యాధులన్నారు. హెపటైటిస్–బీ నివారించడంలో టీకాలు వేయటం చాలా ముఖ్యమైన భాగమన్నారు. ఈ వ్యాధి వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి హెపటైటిస్ ఏ, బీ వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని, హెపటైటిస్–సీ వ్యాక్సిన్‌లను ప్రస్తుతం నిపుణులు అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. 2030 నాటికి వ్యాధిని నివారించాలని లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిందన్నారు.

జిల్లా అడ్మిన్ ఎస్పీగా రాఘవేంద్ర బాధ్యతల స్వీకారం


ఎస్పీ రవిశంకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అడ్మిన్ ఎస్పీ రాఘవేంద్ర

నరసరావుపేట: పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన)గా ఆర్.రాఘవేంద్ర శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాఘవేంద్రకు ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించి, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం తనవంతు కృషిచేస్తానని తెలిపారు. రాఘవేంద్ర 2012 ఏడాదిలో డీఎస్పీగా నియమితులై తొలుత విశాఖ జిల్లాలోని చింతపల్లి పోలీస్ సబ్‌డివిజన్, తర్వాత కడప జిల్లా రాజంపేట, కర్నూలు జిల్లా నంద్యాల డీఎస్పీగా పనిచేశారు. అనంతరం కడప ఇంటెలిజెన్స్ డీఎస్పీగా పనిచేసి, ఈనెల 19న అదనపు ఎస్పీగా ప్రమోషన్ పొందారు. సాధారణ బదిలీల్లో భాగంగా పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్)గా నియమితులయ్యారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి పనులు పూర్తిచేయండి

- జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్
- వివిధ శాఖల అధికారులతో సమీక్ష



నరసరావుపేట: నరసరావుపేటలో ఆగస్టు 20 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ విజయవంతమయ్యేలా తమకు కేటాయించిన పనులు పూర్తిచేయాలనీ జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని స్పందన హాలులో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. క్రీడా ప్రాంగణంలో ట్రాక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 24 గంటలు వైద్యసేవలు అందించే విధంగా టీములను ఏర్పాటుచేయాలని, అంబులెన్స్, స్ట్రెచర్‌లు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా నిరంతరం ఉండేలా చూడాలని, జనరేటర్‌లు అందుబాటులో ఉంచాలన్నారు. మొబైల్ మరుగుదొడ్లు, నీరు అందుబాటులో ఉంచాలన్నారు. క్రీడా ప్రాంగణంలో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారికి సూచించారు. రిక్రూట్‌మెంట్ విధులకు వచ్చే ఆర్మీ సిబ్బందికి వసతి ఏర్పాటు చేయాలన్నారు. అవసమైన చోట సీసీ కెమెరాలను శాశ్వత ప్రాతిపదిక ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులకు అర్థమయ్యేలా గుర్తింపు బోర్డులు, మ్యాపు బోర్డులను అవసరమైన ప్రాంతాలలో ఉంచాలన్నారు. డీఆర్వో కె.వినాయకం పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate

ఎ.ఆర్.ఎం బ్రాంచ్, గవర్నర్‌పేట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఫోన్: 8331011695, 0866-2486566, ఇ-మెయిల్ ఐడి: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిర/చరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే [illegible] స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిర/చరాస్తులను తేది 14.08.2023 న "ఎక్కడ ఎలా ఉన్నదో" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 14.08.2023, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్ ఖాతా నెం. 209272434 కు తేది: 11.08.2023, సా॥ 4.30 గం.ల లోపుగా చెల్లించవలెను.

క్రమ సం.	ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనవి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు M/s బాలాజీ కలర్స్ [illegible]	రూ. 40.17 లక్షలు	[illegible] 200 చ॥గ॥ల ఖాళీ నివాసపు స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 16.00 లక్షలు	రూ. 1.60 లక్షలు
2	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ రాఘవేంద్ర కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ యాతం రాఘవేంద్ర రెడ్డి	రూ. 289.08 లక్షలు	[illegible] 263.33 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 6.00 లక్షలు	రూ. 60,000/-
3	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు [illegible]	రూ. 256.50 లక్షలు	[illegible] 871.20 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 14.00 లక్షలు	రూ. 1.40 లక్షలు
4	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు [illegible] బకాయి: రూ. 2,71,08,230/-	రూ. 2257.47 లక్షలు	[illegible] 4544 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 69.00 లక్షలు	రూ. 6.90 లక్షలు
5	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ శ్రీ సాయి దివ్య కాటన్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ కె.శ్రీనివాసులు.	రూ. 407.24 లక్షలు	ఆస్తి నెం-1: [illegible] ఎ. 0.49 సెంట్ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 36.00 లక్షలు	రూ. 3.60 లక్షలు
			ఆస్తి నెం-2: [illegible] ఎ. 0.29 సెంట్ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 32.00 లక్షలు	రూ. 3.20 లక్షలు
6	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ సిరి కాటన్ కార్పొరేషన్ [illegible]	రూ. 1400.37 లక్షలు	[illegible] ఎ. 1.00 సెంట్లు లేదా 4840 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 28.00 లక్షలు	రూ. 2.80 లక్షలు
7	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ శ్రీ సాయి పద్మావతి ట్రేడర్స్ [illegible] శ్రీ వి. నాగ పద్మావతి.	రూ. 420.38 లక్షలు	ఆస్తి నెం-1: [illegible] 266.66 చ॥గ॥ల విస్తీర్ణంతో ప్లాట్ నెం. 87. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 5.00 లక్షలు	రూ. 50,000/-
			ఆస్తి నెం-2: [illegible] 435.60 చ॥గ॥ల విస్తీర్ణంతో ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.00 లక్షలు	రూ. 40,000/-
8	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ నాగేంద్ర కాటన్ కార్పొరేషన్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ యేసునగంటి వెంకటరావు.	రూ. 1457.01 లక్షలు	[illegible] 2022.22 చ॥గ॥ల [illegible] 1516.67 చ॥గ॥లు) ఖాళీ ఇండస్ట్రియల్ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం	రూ. 95.56 లక్షలు	రూ. 9.56 లక్షలు
9	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ VLM ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: [illegible]	రూ. 324.36 లక్షలు	[illegible] 0.76 సెంట్ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 209 లక్షలు	రూ. 20.90 లక్షలు
10	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ బాలాజీ కాటన్ ట్రేడర్స్ [illegible] శ్రీనివాస రెడ్డి	రూ. 676.55 లక్షలు	[illegible] మొత్తం 526.92 చ॥గ॥లు లేదా 440.50 [illegible] హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 8.90 లక్షలు	రూ. 69,000
11	గుంటూరు మెయిన్ బ్రాంచ్ శ్రీ సాయి కాటన్ ట్రేడర్స్ ప్రొప్రయిటర్: శ్రీ నల్లబోయిన వెంకటపతి(ఋణగ్రహీత) & నల్లబోయిన అమరయ్య(హామీదారు).	రూ. 282.77 లక్షలు	ఆస్తి నెం-1: [illegible] 200 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 21.96 లక్షలు	రూ. 2.20 లక్షలు
			ఆస్తి నెం-2: [illegible] 200 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం. SA 343/2019 మరియు SA 378/2018 [illegible]	రూ. 21.00 లక్షలు	రూ. 2.10 లక్షలు
12	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ [illegible] కాటన్స్ [illegible]	రూ. 626.61 లక్షలు	[illegible] 220 చ॥గ॥ల రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.36 లక్షలు	రూ. 43,600/-
13	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ అరుణాచల్ కాటన్ ట్రేడర్స్ [illegible]	రూ. 343.85 లక్షలు	[illegible] 1622.20 చ॥గ॥లలో 3630 చ॥గ॥ల ఖాళీ భూమి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 102.91 లక్షలు	రూ. 10.30 లక్షలు
14	గుంటూరు మెయిన్ బ్రాంచ్ [illegible]	రూ. 376.97 లక్షలు	[illegible] 242.60 చ॥గ॥ల రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 7.06 లక్షలు	రూ. 0.79 లక్షలు
15	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ సాయి వినాయక కాటన్ ట్రేడర్స్ [illegible] శ్రీ నల్లపనేని రామాంజనేయులు.	రూ. 373.51 లక్షలు	ఆస్తి నెం.1: [illegible] 264.00 చ॥గ॥ల రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 14.97 లక్షలు	రూ. 1.50 లక్షలు
			ఆస్తి నెం.2: [illegible] ఎ. 2.65 సెంట్లు (ఎ. 2.25 సెంట్లు+ఎ. 0.40 సెంట్లు) వ్యవసాయేతర భూమి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 110.06 లక్షలు	రూ. 11.01 లక్షలు
16	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ చైతన్య ఎంటర్‌ప్రైజెస్ [illegible]	రూ. 2107.24 లక్షలు	ఆస్తి నెం-1: [illegible] ఎ. 1.59 సెంట్ల భూమితో కలిపి భవనం మరియు ఇతర సివిల్ నిర్మాణాలు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 177.50 లక్షలు	రూ. 17.75 లక్షలు
			ఆస్తి నెం-2: [illegible] ఎ. 1.59 సెంట్ల భూమిలో ఉంచిన మెషినరీ యూనిట్లు. [illegible]	రూ. 95.85 లక్షలు	రూ. 9.59 లక్షలు
			ఆస్తి నెం-3: [illegible] 44 సెంట్లు లేదా 2129 చ॥గ॥ల ఖాళీ భూమి మరియు [illegible] హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 47.00 లక్షలు	రూ. 4.70 లక్షలు
17	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ సాయి కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ పురిమెట్ల సుబ్బారావు.	రూ. 500.05 లక్షలు	ఆస్తి నెం-1: [illegible] 211 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 8.00 లక్షలు	రూ. 80,000/-
			ఆస్తి నెం-2: [illegible] 214 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 11.00 లక్షలు	రూ. 1.10 లక్షలు
			ఆస్తి నెం-3: [illegible] 225.89 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 11.00 లక్షలు	రూ. 1.10 లక్షలు
			ఆస్తి నెం-4: [illegible] 211 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 8.00 లక్షలు	రూ. 80,000/-
			ఆస్తి నెం-5: [illegible] 200 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 3.40 లక్షలు	రూ. 34,000/-

ఆస్తి తనిఖీ తేది & సమయం: 07.08.2023 , ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ విజయవాడ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695, 0866-2486566.
రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్, విజయవాడ కలెక్షన్ అకౌంట్ నెం. 209272434. ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0006682 కు తేది: 11.08.2023, సా॥ 4.30 గం. లోపుగా చెల్లించవలెను.
* బ్యాంకుకు తెలిసిన/తెలియని, బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.

తేది: 24.07.2023, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్